తీరిన వెతలు.. సమకూరిన వసతులు

- రూ. 25 కోట్లతో 87వ వార్డులో అభివృద్ధి పనులు
- అద్దంలా మెరుస్తున్న రహదారులు
- చేరువైన విద్య, వైద్యం
- స్థానికుల హర్షం



రూ.1కోటి 75 లక్షలతో నిర్మించిన కణితి పీహెచ్‌సీ

కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డుకు మహర్దశ వచ్చింది. గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రాంతాలు ఇప్పుడు అద్భుతంగా రూపుదిద్దుకున్నాయి. నాడు అధ్వానంగా ఉన్న రహదారులు నేడు సొబగులద్దుకున్నాయి. ప్రధాన రహదారులే గాక, అంతర్గత రోడ్లు కూడా అద్దంలా మెరుస్తుండటంతో రాకపోకలకు మార్గం సుగమం అయింది. కణితి పాఠశాల అభివృద్ధితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం చేస్తున్నారు. కణితి పీహెచ్‌సీలో సదుపాయాల కల్పన, పరీక్షలన్నీ ఇక్కడే చేయడంతో పాటు స్పెషలిస్ట్ వైద్యులు కూడా సేవలు అందిస్తుండటంతో వైద్య సేవలు చేరువ కావడంతో వృద్ధులు, రోగులు ఆనందంగా ఉన్నారు.



వడ్లపూడి ఎరుకుల వీధిలో నిర్మించిన కల్వర్టు



తెలికుల వీధిలో నిర్మించిన నూతన సామాజిక భవనం

చాలా సౌకర్యాలు వచ్చాయి



మా ప్రాంతంలో పార్కులు పిచ్చి మొక్కలు, తుప్పలతో కళావిహీనంగా ఉండేవి. ఇప్పుడు పార్కులను ఎంతో అభివృద్ధి చేశారు. గ్రీనరీతో పాటు పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలు, ఇతర మౌలిక వసతులతో పాటు రక్షణ గోడలు, ముఖద్వారాలు, మోరల్ ఆర్ట్స్‌తో తీర్చిదిద్దారు. ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయడంతో వ్యాయామానికి బాగుంది. చిన్నారులు, పెద్దలు, యువత అందరూ పార్కులకు వెళ్లడానికి ఆసక్తి చూపుతున్నారు.

– గాలి ఆనంద్, కణితి ఆర్‌హెచ్ కాలనీ

87వ వార్డులో చేపట్టిన పనులు

- రూ.1 కోటి 75 లక్షలతో వడ్లపూడి కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం
- నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.87 లక్షలతో మరమ్మతులు చేపట్టారు.
- కాళింగ వీధి సామాజిక భవనం రూ.30 లక్షలతో నిర్మాణం
- మదర్ థెరిసా పార్కులో రూ.10 లక్షలతో వాకింగ్ ట్రాక్, మోరల్ ఆర్ట్స్ ఏర్పాటు
- వాకర్స్ పార్కులో రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్, రూ.15 లక్షలతో ప్రహరీ గోడలు, మరమ్మతులు, పిల్లలకు ఆట వస్తువుల ఏర్పాటు
- అమరావతి పార్కులో రూ.14 లక్షలతో ప్రహరీ గోడలకు పెయింటింగ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం, ఆట వస్తువుల ఏర్పాటు
- గణేష్‌నగర్ సిద్ధి వినాయక గుడి నుంచి ముస్లిం వీధి వరకు రూ.19.95 లక్షలతో రోడ్లు
- ముస్లింవీధితో రూ.10.76 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం
- వడ్లపూడి కణితి గాంధీబొమ్మ వద్ద రూ.19.92 లక్షలతో మెయిన్ రోడ్ నిర్మాణం
- కణితి విశ్వబ్రాహ్మణ వీధి – రథాలమ్మ వీధి కార్నర్ వద్ద రూ.16.28 లక్షలతో డ్రెయిన్‌లు, కల్వర్టుల నిర్మాణం
- పాత వడ్లపూడి గణేష్ ఆలయం వద్ద రూ.17.98 లక్షలతో డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణం
- సీడబ్ల్యూసీ నుంచి శక్తి స్కూల్ వరకు రూ.19.89 లక్షల బీటీ రోడ్ నిర్మాణం
- శివాజీనగర్‌లో రూ.15.02 లక్షలతో బీటీ రోడ్లు వేశారు
- తిరుమల నగర్‌లో వినయ్ టవర్స్ నుంచి అమరావతి పార్కు వడ్లపూడి క్యాజిల్ వరకు రూ.19.01 లక్షలతో బీటీ రోడ్
- గాంధీబొమ్మ సెంటర్ నుంచి ఏపీఈపీడీసీఎల్ వరకు రూ.12.06 లక్షలతో బీటీ రోడ్డు నిర్మించారు
- వీఎస్‌పీ కో–ఆపరేటివ్ స్టోర్స్–ఏడు గుళ్ళు, లక్ష్మీపురం రూ.19.99 లక్షలతో అభివృద్ధి పనులు
- గణేష్‌నగర్–నాయీబ్రాహ్మణ వీధి వరకు రూ.19.99 లక్షలతో డ్రెయిన్లు, రోడ్లు, కల్వర్టుల నిర్మాణం
- దుగ్గపువానిపాలెం, లక్ష్మీపురంలో రూ.19.09 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

రోడ్ల నిర్మాణంతో అవస్థలు తప్పాయి



మేము చాలా సంవత్సరాలుగా వడ్లపూడి ఏరియాలోనే ఉంటున్నాం. గతంలో మా ఏరియాలో రోడ్లు, కాలువలు అస్తవ్యస్తంగా ఉండేవి. రోడ్లపై ప్రయాణించాలంటేనే చాలా ఇబ్బంది పడేవాళ్లం. ఇప్పుడు ఆ సమస్య తీరింది. కాలనీలో కొత్త రోడ్లు, కాలువలు, డ్రెయిన్లు నిర్మించడంతో సమస్యలు తొలగాయి.

– దాసరి శ్రీనివాస్, వడ్లపూడి



సిద్ధార్థ నగర్ నుంచి వడ్లపూడి వరకు నిర్మించిన నూతన రోడ్డు

క్లుప్తంగా

పీహెచ్‌సీ ఉద్యోగికి ఉత్తమ సేవా పురస్కారం



దుర్గారావుకు పురస్కారం అందిస్తున్న అధికారులు

గాజువాక: గాజువాక, పెదగంట్యాడ పీహెచ్‌సీల పరిధిలో టీబీ ఫీల్డ్ కో–ఆర్డినేటర్‌గా పని చేస్తున్న నరవ దుర్గారావుకు జిల్లా అధికారులు ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా నగరంలో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు, జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు, జిల్లా ఛాతీ వ్యాధుల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘుమండ సునీల్ కుమార్ చేతులమీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దుర్గారావును పీహెచ్‌సీల సిబ్బంది అభినందించారు.

ప్రజా భాగస్వామ్యంతోనే ఉక్కు పరిరక్షణ



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న ఉక్కు ఉద్యమంలో దేశంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కోరారు. ప్రజా భాగస్వామ్యంతోనే ఉక్కు పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1138వ రోజు, సోమవారం సంస్థకు చెందిన సీవో, సీపీపీ విభాగ కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరును మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరాలు నిర్వహించాలి



పారిశుధ్య కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న అప్పారావు

అగనంపూడి: పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ జనరల్ సెక్రటరీ గొలగాని అప్పారావు కోరారు. అగనంపూడిలోని పారిశుధ్య కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలన్నారు. కార్యక్రమంలో రాజు, సత్యవతి, చిన్నారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో ఉబర్ డ్రైవర్ల ఆందోళన

గోపాలపట్నం: విశాఖ విమానాశ్రయంలోని ఉబర్ పికప్ పాయింట్ వద్ద డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. సీఐటీయూ క్యాబ్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో నినాదాలు చేశారు. డ్రైవర్లకు ఇవ్వాల్సిన రేట్లు బాగా తగ్గించారని అంతే కాకుండా ప్లాట్‌ఫారం ఫీజు రూ. 38 కట్టాలని చెప్పడంతో చాలా తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. ప్లాట్‌ఫారం ఫీజు రద్దు చేయాలని.. అర్ధరాత్రి క్యాబ్ రేట్లలో 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులతో చెల్లుబోయిన నాయుడు తదితరులు

పెదగంట్యాడ: జీవీఎంసీ 76వ వార్డులో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను సోమవారం ప్రారంభించారు. నడుపూరు గ్రామ దేవత పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన నాయుడు సహకారంతో శ్రీ పైడిమాంబ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పూడి సన్నీ, పీత కృష్ణ, పల్లం రవి ఆధ్వర్యంలో ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పోటీల్లో 12 జట్లు పాల్గొంటున్నాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు వరుసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలతో పాటు జ్ఞాపికలను బహూకరించనున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు మంత్రి శంకరనారాయణ, ములగపాక అచ్చెంనాయుడు, బత్తిన భానుకిరణ్, నాగభూషణం, సియ్యాద్రి అప్పలరాజు, గెద్దం రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ నూకాంబికకు సారె సమర్పణ



సారె ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు తదితరులు

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్ క్వారీ రోడ్డులో కొలువుదీరిన స్వర్ణ నూకాంబిక ఆలయ 13వ వార్షికోత్సవాలు కనులపండువగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సారె ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలు తయారు చేసిన పిండివంటలను, పలు రకాల పండ్లను ఊరేగించారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి చీర, సారె సమర్పించారు. ముందుగా అమ్మవారిని కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు దర్శించుకుని, సారె ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు



అగనంపూడి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

అగనంపూడి: ఎన్నికల నేపథ్యంలో అగనంపూడి ఎలక్షన్ చెక్‌పోస్టు వద్ద డాగ్ స్క్వాడ్ సహాయంతో సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ యు.సుబ్బారావు ఆధ్వర్యంలో గాజువాక సీఐ శ్రీనివాసరావు, విశాఖ సౌత్ డివిజన్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. సుబ్బారావు మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, నగదు, మద్యం, బంగారం, వెండి వస్తువులు, ఉచిత తాయిలాలు అరికట్టాలన్నారు. తనిఖీల్లో రాజులు నాయుడు, ఎస్ఐలు జి.దాసు, వి.వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు సంపూర్ణ మద్దతు

ప్రకటించిన నూర్ భాషా దూదేకుల ముస్లిం సేవా సంఘం



పార్టీలో చేరిన నూర్ భాషా దూదేకుల ముస్లిం సంఘం ప్రతినిధులతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గంలోని నూర్ భాషా దూదేకుల ముస్లిం సేవా సంఘం నుంచి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘం ప్రతినిధులు ప్రకటించారు. సోమవారం పెందుర్తిలో జరిగిన కార్యక్రమంలో దాదాపు 20 మంది సంఘ సభ్యులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో సేవలందించారన్నారు. ముఖ్యంగా మైనార్టీలకు పూర్తిస్థాయిలో ఆదుకున్నారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌కు రానున్న ఎన్నికల్లో తమ పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని.. వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ గెలుపునకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ ముస్లిలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర కన్వీనర్ షేక్ ఇస్మాయిల్, సంఘం ప్రతినిధులు షేక్ ఖాన్ సాహెబ్, బాబ్జి, షేక్ అబ్దుల్లా మాస్టర్, పీర్ సాహెబ్, రెహమాన్, సయ్యద్, ఫాతిమా బిబి, సలీమా, ఖాన్ బేబి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో లింగేశ్వరరావు ప్రతిభ

జాతీయ పోటీల్లో స్వర్ణ పతకాలు కైవసం



గోల్డ్ మెడల్స్, షీల్డులతో లింగేశ్వరరావు

ఉక్కునగరం: జాతీయ మాస్టర్ బ్యాడ్మింటన్ పోటీల్లో స్టీల్‌ప్లాంట్ మాజీ ఉద్యోగి బీవీఎస్‌కే లింగేశ్వరరావు రెండు బంగారు పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో హర్యానా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోనెక్స్ – సన్‌రైజ్ 46వ ఇండియన్ మాస్టర్స్ జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2024 పోటీలు నిర్వహించారు. ఈ నెల 14 నుంచి 23 వరకు జరిగిన పోటీల్లో దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలకు చెందిన 1,780 మంది క్రీడాకారుల పాల్గొన్నారు. లింగేశ్వరరావు డబుల్స్ 55+ కేటగిరీలో చెన్నైకు చెంది డాక్టర్ మారన్ తంగవేలుతో పోటీ పడి బంగారు పతకం సాధించారు. అదే విధంగా 55+ మిక్స్‌డ్ కేటగిరీలో పూణేకు చెందిన రాజశ్రీ భావేతో పాల్గొని మరో బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు బంగారు పతకాలు సాధించిన ఏకైక క్రీడాకారుడు లింగేశ్వరరావు కావడం గమనార్హం. ఆయనను ఉక్కు అధికారులు, క్రీడాకారులు, పలు సంఘాల ప్రతినిధులు అభినందించారు.

ఆత్మీయ సత్కారం



ఎమ్మెల్యే నాగిరెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్‌టీయూసీ నాయకులు


పెదగంట్యాడ: ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ డిప్యూటీ రీజినల్ కో–ఆర్డినేటర్‌గా నియమితులైన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని వైఎస్సార్‌టీయూసీ నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. యూనియన్ నాయకులు వై.మస్తానప్ప, నక్క వెంకటరమణ, పిట్టా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగిరెడ్డి గాజువాక నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ఎన్నేటి రమణ, దాలినాయుడు, సంపంగి ఈశ్వరరావు, గొందేశి అప్పలరెడ్డి, బోరా శశిభూషణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


విశాఖ పశ్చిమలో సీపీఐ పోటీ

దాబాగార్డెన్స్: విశాఖలో సీపీఐ పోటీ చేయాలని నిర్ణయించిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి తెలిపారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థుల వివరాలను రాష్ట్ర నాయకత్వానికి నివేదించామన్నారు. విశాఖ పార్లమెంట్ స్థానానికి కూడా పోటీ చేసే ఆలోచన ఉందన్నారు. సీపీఐ విశాఖ జిల్లా సమితి కార్యవర్గ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. జేవీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మోహనరూపా.. జ్యోతి స్వరూపా..

- నేత్రపర్వంగా అయ్యప్ప స్వామి దర్శనం
- జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు





షీలానగర్, స్టీల్‌ప్లాంట్ లోని ఆలయాల్లో విశేష అలంకరణలో అయ్యప్పస్వామి

అక్కిరెడ్డిపాలెం: జ్యోతి స్వరూపుడు అయ్యప్ప స్వామి సుందరరూపంలో దర్శనమిచ్చారు. స్వామి జన్మతార ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని షీలానగర్‌లోని ఆలయంలో అయ్యప్పస్వామి జయంత్యుత్సవాన్ని కనులపండువగా జరిపించారు. స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో గురుస్వామి అదపాక వెంకటరమణ సారథ్యంలో సాయంత్రం ఉత్సవాలను మేళతాళాలతో ఘనంగా జరిపించారు. విశేష అలంకరణలో స్వామి దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఎస్.రవికుమార్, సీహెచ్.మురళీశ్వరరావు, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ప్రతినిధులు



చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ప్రతినిధులు

చిన్నారులతో కేక్ కట్ చేయించారు. అనంతరం అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో సేవా సంఘం ప్రతినిధులు చరపాక నాగార్జున రాజు, సంబారు రాజు, ఎస్.ఆర్.వైద్యనాథన్, మరడాని శ్రీనివాసరావు, శీలంశెట్టి విశ్వేశ్వరరావు, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ఆలయంలో..

ఉక్కునగరం: ఫాల్గుణమాసం ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని అయ్యప్పస్వామి జయంత్యుత్సవాన్ని స్టీల్‌ప్లాంట్‌లోని ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున అష్టద్రవ్య గణపతి హోమం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు నాగేశ్వర శర్మ నేతృత్వంలో నవ ఫల రసాభిషేకం చేశారు. అనంతరం స్వామి విశేష అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పూజా కార్యక్రమాల్లో భాగంగా సంధ్యా పూజ, నక్షత్ర హారతి నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కోలాటం పోటీల విజేతలకు బహుమతులు

పరవాడ: పరవాడలో పైడిమాంబ పండగ సందర్భంగా భాగంగా ఆదివారం నిర్వహించిన కోలాటం పోటీలు ఉత్సాహంగా సాగాయి. పోటీల అనంతరం విజేతలకు పెద్దలు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన బంగారమ్మపురం జట్టుకు రూ.15 వేలు ద్వితీయ బహుమతి కింద శ్రీరామపట్నం జట్టుకు రూ.12వేలు, తృతీయ స్థానంలో నిలిచిన మొగలిపురం జట్టు రూ.9వేలు, నాలుగో బహుమతిగా లక్కవరం జట్టుకు రూ.6000, ఐదో బహుమతి కింద జుత్తాడ జట్టుకు రూ.3000 నగదును సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు అందజేశారు. కార్యక్రమంలో చుక్క రామునాయుడు, బండారు రామారావు, రెడ్డి శ్రీనివాసరావు, అప్పలనాయుడు, నాయకులు పాల్గొన్నారు.

వర్ణహేల



ఫాల్గుణ పౌర్ణమి పర్వదినాన.. వసంత రుతువు ఆగమన వేళ వర్ణ శోభితమైన హోలీ పండగను సోమవారం వేడుకగా నిర్వహించారు. చిన్నా పెద్ద ఉత్సాహంగా పాల్గొని, ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. యువతీ యువకులు రంగుల్లో మునిగి తేలారు.



చిన్నారులు రెయిన్ గన్‌లతో సందడి చేశారు. గాజువాక బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో మిఠాయిలు పంచారు. గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లతో పాటు పెదగంట్యాడ మండలంలోని వుడా కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, బర్మా కాలనీ,





గాంధీ నగర్, పెదగంట్యాడ, అక్కిరెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో హోలీ సంబరాలు నిర్వహించారు.

– పెదగంట్యాడ/ గాజువాక/అక్కిరెడ్డిపాలెం

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు



గంజాయి నిందితుడితో జీఆర్పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వేస్టేషన్‌లో గంజాయి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని గవర్నమెంట్ రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం.. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీసు (డీఎస్ఆర్పీ), బి.మోహనరావు ఆదేశాలతో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్ఐ జి. శ్రీనివాసరావు, ఆర్పీఎఫ్ ఎఎస్ఐ అనంతరావులు సిబ్బందితో సోమవారం రైల్వేస్టేషన్‌లో పలు ప్లాట్‌ఫారాలను తనిఖీచేస్తుండగా బి.పవన్‌కుమార్ బ్యాగులో 3.5 కిలోల గంజాయిని గుర్తించారు. దీనికి విలువ రూ.17,500 ఉంటుందన్నారు. విశాఖ మీదుగా చెన్నైకి గంజాయి తీసుకువెళ్తున్నట్లు విచారణలో అంగీకరించినట్లు జీఆర్పీ సిబ్బంది తెలిపారు. పవన్‌ను అరెస్టు చేసిన రిమాండు నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్టు జీఆర్పీ ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు.